తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
పేజీలు : 08
ఆదివారం
31 ఆగస్ట్ 2025
Follow :

# ప్రతి ఉద్యోగి రిటైర్మెంట్ జీవితంలో ఓ కొత్త కోణాన్ని ఆవిష్కరిస్తుంది

## సైబరాబాద్ సిపి అవినాష్ మహంతి



**శేరిలింగంపల్లి, ఆగస్టు 30 (జనంసాక్షి) :** ప్రతి వ్యక్తిగత జీవితంలో ఉద్యోగ విరమణ అనేది ఎంతో భావోద్వేగంతో కోరుకుంటుందని, ఇది విరమణ పొందిన ఉద్యోగి జీవితంలో మరో కొత్త కోణాన్ని ఆవిష్కరిస్తుందని సిపి వివరించారు. ఈ మేరకు శనివారం సైబరాబాద్ కమిషనరేట్ కార్యాలయం ఆవరణలోని కాన్ఫరెన్స్ హాలులో 14 మంది పోలీసు అధికారుల ఉద్యోగ విరమణ పురస్కరించుకొని ఏర్పాటుచేసిన ప్రత్యేక కార్యక్రమానికి సైబరాబాద్ ట్రాఫిక్ విభాగం జాయింట్ సిపి గజరావు భూపాల్ తదితరులతో కలిసి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ అధికారులకు వారి పెన్షన్ పేపర్లను అందించడంతోపాటు హృదయపూర్వక శుభాకాంక్షలు అన్న తెలియజేశారు. అనంతరం ఆయా పోలీసు అధికారులు వివిధ సందర్భాలలో చూపిన చొరవ, ధైర్య సాహసాలు, సమయస్ఫూర్తిని గుర్తు చేస్తూ కొనియాడారు. రిటైర్మెంట్ అనేది ప్రభుత్వ ఉద్యోగి జీవితంలో ఒక భాగం అని, ఇకనుండి వారి జీవితంలో మరో కొత్త కోణం ఆవిష్కృతమై కుటుంబ బాధ్యతలు, సంక్షేమం పట్ల విధినిర్వహణను చేపట్టాల్సి ఉంటుందని చమత్కరించారు. ట్రాఫిక్ విభాగం జాయింట్ సిపి గజరావు భూపాల్ మాట్లాడుతూ ప్రతినెల పోలీస్ అధికారుల ఉద్యోగ విరమణ జరుగుతూనే ఉంటుందని, కానీ ఆగస్టు నెలలో జరిగిన రిటైర్మెంట్ కు ఓ ప్రత్యేకత ఉందని, మీరంతా ఎంతో ప్రత్యేకత కలిగిన పోలీసు అధికారులుగా ఆయన అభివర్ణించారు. ఉద్యోగ విరమణ ద్వారా సదరు ఉద్యోగులు పోలీసు శాఖను వదిలేయడంతోపాటు ఇన్నేళ్ల తమ ఉద్యోగ నిర్వహణ అనుభవాలను, జీవిత విలువలను తమతో తీసుకెళు న్నారని పేర్కొన్నారు. ఇప్పటినుండి మరో దిశలో తమ సేవలను ఈ సమాజం కోసం రిటైర్ అవుతున్న ఉద్యోగులు అందించాలని జాయింట్ సిపి ఆకాంక్షించారు. రిటైర్ అయిన పోలీసు అధికారులలో రోడ్డు భద్రత విభాగం డిసిపి ఎల్ సి నాయక్, అడ్మిన్ సిపిఓ ఎం రవిచందన్ రెడ్డి, బాలనగర్ జోన్ అడిషనల్ డీసీపీ పాలేరు సత్యనారాయణ, ఎస్సైలు షేక్ చాంద్ పటేల్, కట్ట బస్సు లింగం, మాధవ రెడ్డి, కె. వీరయ్య, కె. సంగమేశ్వర్, ఎం. మాణిక్యం, ఎండి. గౌస్ అలీ, ఇతర పోలీసు అధికారులు ఉన్నారు. రిటైర్మెంట్ కార్యక్రమానికి హాజరైన వారిలో పోలీస్ అధికారులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# ఘట్కేసర్ తహసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి



(జనంసాక్షి) ఘట్కేసర్ ఆగస్టు 30:

మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మండల తాహసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి. రెవెన్యూ సదస్సులు, భూ భారతీ, సదస్సులలో అందించిన దరఖాస్తులను నిబంధనలకు అనుగుణంగా నిర్మిత సమయానికి పరిష్కరించి, సర్టిఫికెట్లు జారీ చేయాలని మేడ్చల్– మల్కాజ్గిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కులం, స్థానికత, ఆదాయం తదితర సర్టిఫికెట్ల కోసం చేసిన దరఖాస్తులు జాప్యం లేకుండా వెంటనే జారీ చేయాలని, సర్టిఫికెట్ జారీలో పొరపాట్లు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, అవసరమైతే క్షేత్రస్థాయి పర్యవేక్షణ జరిపి అర్హులను గుర్తించి, ధృవీకరణ పత్రాలను ఇవ్వాలని ఆయన అన్నారు. అనంతరం ఘట్కేసర్ మున్సిపల్ కమిషనర్ రాజేష్ తో కలిసి ఏదిలాబాదు చెరువులోని వినాయక నిమజ్జను ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఘట్కేసర్ తహసీల్దార్ రజిని, డిప్యూటీ తాసిల్దార్ రాజేందర్, సీనియర్ అసిస్టెంట్ ఆదిత్య, సర్వే రూప, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎస్టీ హక్కులు ఎవరూ తీసివేయలేరు

**భద్రాచలం ఎమ్మెల్యే వెంకట్రావ్ వ్యాఖ్యలకు గోర్ బంజారా హక్కుల సాధన సమితి సంఘం తీవ్ర వ్యతిరేకత**



**దోమ ఆగస్ట్ 30 జనం సాక్షి :** తెలంగాణలో ఎస్టి జాబితా నుంచి కొన్ని వర్గాలను తొలగించాలని భద్రాచలం ఎమ్మెల్యే వెంకట్రావ్ చేసిన వ్యాఖ్యలకు గోర్ బంజారా హక్కుల సాధన సమితి సంఘం తీవ్రంగా స్పందించింది. బంజారాలను ఎస్టి జాబితా నుంచి తొలగించాలన్న డిమాండ్ పూర్తిగా అన్యాయం మరియు అప్రజాస్వామ్యమని సంఘం నాయకులు స్పష్టం చేశారు. సంఘం రాష్ట్ర అధ్యక్షులు వినోద్ జాదవ్ మాట్లాడుతూ 1976లోనే కేంద్ర ప్రభుత్వం గిరిజనుల జీవన విధానం, వెనుకబాటుతనం, సామాజిక పరిస్థితులను బట్టి బంజారాలను ఎస్టి జాబితాలో చేర్చింది. ఇది చారిత్రకంగా సరైన నిర్ణయం. దానిని ప్రశ్నించడం అంటే గిరిజన సమాజాన్ని మళ్లీ వెనుకకు నెట్టే ప్రయత్నమే" అని పేర్కొన్నారు. వెనుకబడిన గిరిజనులకు ఇచ్చిన హక్కులను తీసివేయాలని డిమాండ్ చేయడం బంజారా సమాజాన్ని విభజించే ప్రయత్నం. భద్రాచలం ఎమ్మెల్యే వెంకట్రావ్ వంటి నాయకులు ప్రజల సమస్యలపై దృష్టి పెట్టాలి తప్ప కలహాలు రేపకూడదు అని అన్నారు. ప్రభుత్వం తప్పుడు వాదనలను పరిగణనలోకి తీసుకోకుండా ఎస్టి హక్కులను కాపాడకపోతే, రాష్ట్రవ్యాప్తంగా ప్రతి తండా సేవలాల్ కమిటీ సభ్యులు భారీ ఎత్తున ధర్నాలు చేస్తారని గోర్ బంజారా హక్కుల సాధన సమితి సంఘం రాష్ట్ర అధ్యక్షులు వినోద్ జాదవ్ ఉపాధ్యక్షులు వీరేందర్ హెచ్చరించారు. ఈ సమావేశంలో లంబాడా హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి గోవింద్ నాయక్ పాల్గొని సంఘానికి మద్దతు తెలిపారు.

# ప్రొఫెసర్ కోదండరాంకి శుభాకాంక్షలు



**(జనంసాక్షి) ఘట్కేసర్ ఆగస్టు 30:** గవర్నర్ కోటా ఎమ్మెల్సీగా కోదండరామ్ పేరును ఖరారు చేసిన సందర్భంగా ఆయన నివాసానికి వెళ్లి పుష్పగుచ్ఛం అందజేసి ప్రొఫెసర్ కోదండరాంకి శుభాకాంక్షలు తెలియజేసిన ఘట్కేసర్ ఐక్య కార్యాచరణ కమిటీ కన్వీనర్ మారం లక్ష్మారెడ్డితో పటు మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఆర్యవైశ్య మహాసభ ప్రధాన కార్యదర్శి బచ్చు నగేష్ కుమార్ గుప్త తధితరులుపాల్గొన్నారు.

# ఆధ్యాత్మికత వారసత్వాన్ని కాపాడుకోవాలి

**వేద పాఠశాల అభివృద్ధికి సహకరిస్తాం**

**శ్రీ లక్ష్మీ చెన్నకేశవస్వామి వేద పాఠశాల అభివృద్ధికి రూ,3 లక్షల విరాళం ప్రకటన**

**ఐక్యత పౌండేషన్ చైర్మన్,టాస్క్ సి.ఓ.ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి**



**తలకొండపల్లి ఆగష్టు 30(జనంసాక్షి):**

ఆధునిక యుగంలో నేటి యువత సాంకేతిక పరిజ్ఞానంతో పాటు ఆధ్యాత్మిక చింతల అలవర్చుకోవాలని ఐక్యత పౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం తలకొండపల్లి మండలంలోని చుక్కాపూర్ గ్రామంలో ఉన్న శ్రీ లక్ష్మీ చెన్నకేశవస్వామి దేవాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొని స్వామి వారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. తదనంతరం ఆలయ పూజారి వెంకటేశ్వర శర్మ ఆలయ అభివృద్ధికి సహకరించాలని సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డిని కోరారు. ఆలయ ప్రాంగణంలో నిర్మిస్తున్న వేద పాఠశాలను సందర్శించిన సుంకిరెడ్డి మాట్లాడుతూ.. ఆధ్యాత్మిక వారసత్వ పరిరక్షణలో బాగంగా వేద విద్య పాఠశాలలు చాలా అవసరమని, వాటి పునర్నిర్మాణాలు మనందరం బాధ్యతగా తీసుకోవాలని ఆయన అన్నారు. వేద పాఠశాల అభివృద్ధికి తన వంతు సహకారంగా రూ.3 లక్షల గ్రానైట్ వర్క్ పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. వేద పాఠశాల ఫౌండర్ వెంకటేశ్వర శర్మ మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా ఎన్నో గొప్ప దేవాలయాల పునర్నిర్మాణా లకు పెద్ద ఎత్తున సహాయ సహకారాలు అందిస్తూ,ధర్మ రక్షణకు కృషిచేస్తున్న సుంకిరెడ్డి మా వేద పాఠశాలను సందర్శించి అభివృద్ధికి తోడ్పాటునందిస్తున్నందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆశీస్సులతో జీవితంలో ఇంకా ఉన్నత శిఖరాలను చేరుకోవాలని మనసారా దీవించారు. గ్రామస్తుల కోరిక మేరకు గ్రామంలోని రేణుక ఎల్లమ్మ దేవాలయాన్ని సందర్శించి ఆలయ అభివృద్ధికి సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఫౌండర్ వెంకటేశ్వర శర్మ గారితో పాటు,గ్రామస్తులు పోచయ్య, కృష్ణయ్య, నర సింహ, మల్లయ్య, వెంకటయ్య, యాదయ్య, జంగయ్య, కృష్ణయ్య, నరేందర్ గౌడ్, అశోక్, శ్రీను, సిద్దు, వీరయ్య, మల్లయ్య, శ్రీనివాస్, బాలయ్య, చంద్రయ్య, నవీన్, శివ, రాజేష్, లక్ష్మయ్య, దశరథం, ఐక్యత ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.



## నిషేధిత మత్తుమందు విక్రయిస్తున్న నిందితుడు అరెస్టు



**రాజేంద్రనగర్, ఆగస్టు29 (జనంసాక్షి):** నిషేధిత మత్తుమందు విక్రయిస్తున్న నిందుతున్ని శంషాబాద్ ఎక్సైజ్ శాఖ పోలీసులు అరెస్టు చేశారు. శుక్రవారం శంషాబాద్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ సూపరింటెండెంట్ శ్రీనివాస్ తెలిపిన ప్రకారం శంషాబాద్ ఎస్ఎచ్ఓ దేవేందర్ రావు, సిబ్బంది ఎన్డిపిఎస్ కిందకు వచ్చే 2010 నేత్రజెపామ్ 10 మిల్లిగ్రాముల మాత్రలు విక్రయిస్తున్న నిందుతుడు నాడే బిర్జు(37) ను గుర్తించి, 1.14 కిలోల నిషేధిత మత్తుమందు ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.మల్లేపల్లి నాగరాజు నుండి కొనుగోలు చేసి కర్ణాటక నుండి తీసుకువచ్చినట్లు, సరఫరాధారుని కూడా కేసులో 2 గా చేర్చాడని పోలీసులు వెల్లడిం చారు. నిందుతున్ని అరెస్టు చేసి జ్యూడిషియల్ రిమాండ్కు తరలించారు. ఈ కేసులోఎవరెవరు ఉన్నారని విషయంపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## మణికొండలో భక్తిశ్రద్ధలతో వినాయక పూజలు



**రాజేంద్రనగర్,ఆగస్టు30(జనంసాక్షి):** మణికొండ మున్సిపాలిటీలో ని భక్తులు ఏర్పాటు చేసినటువంటి గణేష్ మండపాలను మణికొండ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ కొండకళ్ళ నరేందర్ రెడ్డి గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి మల్లేష్ ముదిరాజ్ తో కలిసి మండపాల్లోని వినాయకులను దర్శించుకున్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కోఆప్షన్ మెంబర్ జి. సిద్దప్ప, రంగారెడ్డి జిల్లా కౌన్సిల్ మెంబర్ చిలుకూరి బీరప్ప, మణికొండ మున్సిపాలిటీ భాజపా అధ్యక్షులు బి.రవి కాంత్ రెడ్డి, ఉపాధ్యక్షులు వెంకటాచారి, మాజీ ఎంపీటీసీ ఎం. రాఘవరెడ్డి, రామకృష్ణారెడ్డి మాజీ కౌన్సిలర్ కావ్య శ్రీరాములు, శైలజ శ్రావణ్ గంగాధర్, మాజీ కోఆప్షన్ మెంబర్ జయలక్ష్మి కాలనీ కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

## ఘననాథుడి పూజలో దోమ తహసీల్దార్



**దోమ ఆగస్ట్ 30 (జనంసాక్షి):** దోమ మండల కేంద్రంలోని ఇందిరమ్మ కాలనిలో కొలువు దీరిన బొజ్జ గణపయ్య పూజ, హెూమ కార్యక్రమంలో దోమ మండల తహసీల్దార్ గోవిందమ్మ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు .ఈ సందర్భంగా గోవిందమ్మ మాట్లాడుతూ కాలనీ వాసులు ఎక తాటిపై ఉండి అతి తక్కువ సమయంలో శాశ్వతంగా వినాయక షెడ్డు నిర్మించడం హర్షించదగ్గ విషయమన్నారు. అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. కాలనీ వాసులు తహసీల్ సిబ్బందిని శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో నాయాబ్ తహసీల్దార్ నర్సిములు, ఆర్ఐలు సుదర్శన్, రాంచందర్ రావ్, స్థానిక పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్, కాంగ్రెస్ అధికార ప్రతినిధి ఈడిగి రమేష్ గౌడ్, పిఏసిఎస్ డైరెక్టర్ జాకటి వెంకటయ్య, అర్చకులు గౌరారం రాఘవేందర్ రావ్,ఈ జి ఎస్ సిబ్బంది, సిఎస్ సి నిర్వాహకులు చంద్రశేఖర్ గౌడ్,బోయిని వెంకటయ్య, చాకలి రాఘవేందర్,గొడుగు రమేష్,వెంకట్ రాములు,వీరన్న, శ్రీనివాస్, బిచ్చయ్య, సుజాత, భాగ్య, బసమ్మ, మాధవి, జయమ్మ, అలవేలు, భారతమ్మ,మంజుల, పాల్గొన్నారు.

# సీలింగ్ రైతుల అక్రమ అరెస్టులు

- పోలీసుల చర్యలపై సిపిఎం ఆగ్రహం





**అబ్దుల్లాపూర్ మెట్టు, ఆగస్టు 30 (జనంసాక్షి):** సిపిఎం పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల నాయకులను, గ్రామ రైతులను పోలీసులు ఎటువంటి కార్యక్రమం లేకుండానే అక్రమంగా అరెస్టు చేయడంపై గ్రామంలో ఉద్రిక్తత నెలకొంది. శనివారం అసెంబ్లీ ముట్టడి ఉందన్న పేరుతో పోలీసులు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీని హౌస్ అరెస్టు చేయగా, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏర్పుల నరసింహులను అదుపులోకి తీసుకున్నారు. ఇదే సమయంలో అనాజ్‌పూర్ గ్రామంలో 15మంది సీలింగ్ రైతులను అరెస్టు చేసి మెట్టు పోలీస్ స్టేషన్‌కు తరలించడంతో గ్రామంలో ఉద్రిక్తత చెలరేగింది.రైతుల అరెస్టులకు నిరసనగా గ్రామ ప్రజలు, రైతులు, మహిళలు స్వచ్ఛందంగా రోడ్డుమీదికి వచ్చి గ్రామ పంచాయతీ కూడలిలో బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు. ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. గ్రామ వ్యాపార సంస్థలన్నీ స్వచ్ఛందంగా మూతపడ్డాయి. "మా నాయకులు, రైతులు విడుదలయ్యేంతవరకు రోడ్డుమీద లేచేది లేదని" ప్రజలు స్పష్టంచేశారు. పోలీసుల ప్రయత్నాలు విఫలమవ్వగా, చివరికి అరెస్టు చేసిన వారిని విడుదల చేసిన తర్వాతే రోడ్డుమీద కూర్చున్న ప్రజలు లేచారు.తరువాత సిపిఎం జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య, జిల్లా నాయకులు ఏర్పుల నరసింహ, ఇతర పార్టీ నాయ కులు గ్రామానికి వచ్చి రైతులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ "ఎటువంటి పార్టీ పిలుపు లేకున్నా పెట్టుబడిదారుల, రాజకీయ నాయకుల ఒత్తిడితోనే పోలీసులు అక్రమ అరెస్టులు చేశారు. రైతుల పక్షాన పట్టా పాస్‌బుక్కులు వచ్చేంతవరకు భూమిని మాత్రం వదలేది లేదని", హితవు పలికారు. "అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని, కమ్యూనిస్టులను భయపెట్టలేరని" స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే స్పందించి స్థానిక ఎమ్మెల్యే ఆధ్వర్యంలో రైతులతో చర్చలు జరిపి పట్టా పాస్‌బుక్కులు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మహిళా సంఘం జిల్లా కార్యదర్శి సుమలత, మండల కమిటీ సభ్యులు గుండె శివ, కావాలి జంగయ్య, చిర్ర శివకుమార్, బి.కనకయ్య, ఎం.శ్రీశైలం, మాజీ ఉపసర్పంచ్ వరకాల బాలరాజ్, ఎలకపల్లి మహేష్, కావాలి రాములు, పెండ్యాల బిక్షపతి, ఇంజమూర్ రవి, బండారి రంగయ్య, ఉప్పుల వెంకటేష్, తాటిపల్లి యాదయ్య గౌడ్, వర్కాల ప్రవీణ్, పరకాల రాణి, వింజమూరు జ్యోతి, పాల్గొన్నారు.

## మేడిపల్లి ప్రింట్ మీడియా ప్రెస్ క్లబ్ లో వినాయక పూజలు



**బోడుప్పల్ ఆగస్టు 30 (జనంసాక్షి):** మేడిపల్లి ప్రింట్ మీడియా ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా వినాయక పూజలు శోభాయమానంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మేడిపల్లి ఇన్స్పెక్టర్ గోవింద్ రెడ్డి,ఫీర్జాదిగూడ మున్సిపల్ కమిషనర్ త్రిలేశ్వర్ రావు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా అతిథులకు శాలువాతో సన్మానించారు.ఈ మేంకు మాట్లాడుతూ వినాయకుని ఆశీస్సులతో ప్రతి ఒక్కరి జీవితంలో శ్రేయ స్సు నెలకొని, సమాజంలో ఐకమత్యం పెంపొందాలని ఆకాంక్షించారు. పూజలతో పాటు సామాజిక సేవా కార్యక్రమాలనూ చేపట్టాలని ప్రెస్ క్లబ్ ప్రతినిధులను పిలు పునిచ్చారు. సమాజానికి మేలు కార్యక్రమాలు,పర్యావరణ పరిరక్షణ, విద్యా సహా యం, రక్తదాన శిబిరాలు సేవా కార్యక్రమాలను జర్నలిస్టులు ముందుండి నిర్వహి స్తే సమాజానికి ఆదర్శంగా నిలుస్తారని పేర్కొన్నారు.ప్రెస్ క్లబ్ ఆద్యక్షులు చీర్ర శ్రీదర్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి వడ్డేమాను సుందర్ ,కోశాధికారి మరాటి మల్లేష్, ముఖ్య సలహాదారులు విసూర్యనారాయణ రెడ్డి,కల్యారి ఏల్లయ్య , సభ్యులు పాల్గోన్నారు.

## ఉద్యోగవిరమన సభలో దోమ బీఆరెస్ నాయకులు

### – మాజీ సర్పంచ్ కె. రాజిరెడ్డి



**దోమ ఆగస్ట్ 30 (జనంసాక్షి):** పరిగి జిల్లా పరిషత్ పాఠశాలలో గెజిటెడ్ ప్రధానో పాధ్యాలు గా పనిచేసిన బుద్ధుల కృష్ణరెడ్డి పదవి విరమణ సభకు అలాగే ఎస్ వి ఎస్ గార్డెన్ లో జరిగిన విజయ్ బాబు రిటర్మెంట్ సభకు దోమ మండల బీఆరెస్ నాయకులు దోమ మండల సర్పంచ్ల సంగం మాజీ అధ్యక్షులు కె.రాజిరెడ్డి, పార్టీ అధ్యక్షులు గోపాల్ గౌడ్, హాజరు అయ్యి కృష్ణ రెడ్డి సేవలను కొనియాడారు.జిల్లా రేషన్ డిలర్ల సంగం అధ్యక్షులు సురేందర్ రెడ్డి, లిక్కర్ వ్యాపారి బుద్ధుల విష్ణు వర్ధన్ రెడ్డి లు పాల్గొని శాలువ తో సన్మానం చేసారు....

## మట్టి వ్యాపారి దండుగుల కృష్ణ చేసిన ఆరోపణలు అవస్తవం

### – మార్కెట్ కమిటీ వైస్ చేర్మెన్ మంకాల కర్ణాకర్



**ఇబ్రహీంపట్నం, ఆగష్టు 30(జనంసాక్షి):** మట్టి వ్యాపారి దండుగుల కృష్ణ తనపై చేసిన ఆరోపణలు అవాస్తవమని మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మంకాల కర్ణాకర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన గ్రామంలో పరిమితులకు మించి మట్టి తరలిస్తుంటే అధికారులు తనకు సమాచారం ఇవ్వడంతోనే తను అక్కడికి వెళ్లానని విషయం తనకి ఎలాంటి సంబంధం లేదని తెలిపారు. తన తప్పు తాను తెలుసు కొని దండుగుల కృష్ణ క్షమాపణ కోరడం సంతోషకరమని అన్నారు.

## నిమ్స్‌లో ఉద్యోగుల పదవీ విరమణ

- ఘనంగా సన్మానించిన డైరెక్టర్ ప్రొఫెసర్ నగరి బీరప్ప



**ఖైరతాబాద్, ఆగస్ట్ 30 (జనంసాక్షి) :** నిమ్స్ ఆసుపత్రిలో ఉద్యోగం చేస్తున్న పలువురు ఉద్యో గులు శనివారం పదవీ విరమణ చేశారు. ఎమర్జె న్సీ భవనం ఐదవ అంతస్తు ట్రామా ఆడిటోరియం లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆసుపత్రి డైరె క్టర్ ప్రొ.నగరి భీరప్ప ఘనంగా సత్కరించి, వారు ఆసుపత్రికి అందించిన సేవల్ని కొనియాడారు. పద వీ విరమణ పొందుతున్న వారిలో వి.రాజ్యలక్ష్మి డిప్యూటీ రిజిస్ట్రార్, వై.ఆశా రాణి అసిస్టెంట్ పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్, ఎమ్.మల్లికార్జునా సీని యర్ టెక్నికల్ ఆఫీసర్, సన్యాసి రాజు విన్నకోట లాబ్ టెక్నీషియన్ గ్రేడ్-2, కోటేశ్వరమ్మ కోదాటి నర్సింగ్ ఆఫీసర్, రమణమ్మ రామసింగు నర్సింగ్ ఆఫీసర్, గ్రేస్ సుజనా వస నర్సింగ్ ఆఫీసర్లు ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ రిజిస్ట్రార్ ప్రొ.శాంతి వీర్, అసిస్టెంట్ రిజిస్ట్రార్ దయాకర్, ఏ.ఎన్.జ్యోతి శైలజ, మీడియా రిలేషన్ ఆఫీసర్ సత్య గౌడ్, ప్రిన్సిపాల్ శ్రీనివాసులు, భరత్ భూషణ్, వివిధ ఉద్యోగుల సంఘ నాయకులు, ఉద్యోగులు, బంధువులు పెద్ద ఎత్తున పాల్గొని సత్కరించారు.

# వీధి నాటకోపాధ్యాయుల వికారాబాద్ జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక

- జిల్లా నూతన అధ్యక్షుడిగా కాసింపురం కురువ అంజిలయ్య

**బొంరాస్ పేట, ఆగస్టు 30 (జనంసాక్షి):** మండల పరిధిలోని తుంకిమెట్ల గ్రామంలో శనివారం జిల్లా వ్యాప్తంగా ఉన్న 60 మంది వీధి నాటకోపాధ్యాయులు సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వికారాబాద్ జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.నూతన జిల్లా అధ్యక్షుడిగా బషీరాబాద్ మండలం ఖాసీంపురం గ్రామానికి చెందిన కురువ అంజిలయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.గౌరవ అధ్యక్షుడిగా చాకలి రాములు,అంజిలప్ప(బొంరాస్ పేట), సలహాదారుగా గంజిపల్లి పెద్ద రామయ్య(బొంరాస్ పేట),ఉపాధ్యక్షుడుగా హన్మయ్య (పరిగి),ప్రధాన కార్యదర్శిగా రాములు(పెద్దముల్),సహాయ కార్యదర్శిగా అమృతయ్య గౌడ్(ధరూర్),కోశాధికారిగా చిన్న రాములు(కొడంగల్),ప్రచార కార్యదర్శిగా శివకుమార్(బొంరాస్ పేట),కార్యదర్శిగా రఘుపతి రెడ్డి(బంట్వారం),ఇతర కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు మాట్లాడుతూ ప్రభుత్వ పథకాల అమలులో వీధి నాటక ప్రదర్శనల ద్వారా ప్రచారం



నిర్వహించాలని,కుటుంబ జీవనం దుర్భరంగా ఉన్న నాటకోపాధ్యాయులకు ప్రతినెల రూ.15000 అందించాలన్నారు.ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి,ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం కల్పించి,కుటుంబ బీమా కల్పించాలన్నారు.జిల్లా వ్యాప్తంగా ఉన్న వీధి నాటక ఉపాధ్యాయుల సంఘానికి “అటుకు” అనే పేరు నిర్ధారించినట్లు తెలిపారు.

# డివిజన్‌లోని పలు గణేష్ మండపాలను సందర్శించిన కార్పొరేటర్ కొలుకుల జగన్



**కుత్బుల్లాపూర్ ఆగస్టు 30 (జనంసాక్షి):** గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని జగద్గిరిగుట్ట డివిజన్ కార్పొరేటర్ కొలుకుల జగన్ డివిజన్ పరిధిలోని అంజయ్య నగర్, శివనగర్, భూదేవి హిల్స్, చంద్రగిరి నగర్, సంజయ్ పురి కాలనీ, తదితర బస్తీలలో పర్యటించి మండపాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలు మండపాల వద్ద నిర్వాహకులు ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ జగన్ మాట్లాడుతూ నిర్వాహకులు మండపాల వద్ద పలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కుల మతాలకతీతంగా వేడుకలు నిర్వహించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ యువజన నాయకులు కొలుకుల జైహింద్, మల్లేష్ గౌడ్, ప్రవీణ్ కుమార్ గుప్తా, రమేష్ గుప్తా, శ్రీనివాసరావు, విట్టల్ ముదిరాజ్, బ్రహ్మచారి, దినేష్, హనుమంతు, తిరుపతిరావు, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మంకాల కర్ణాకర్ పైన చేసిన పిర్యాదు వెన్నక్కి తీసుకున్న దండుగుల కృష్ణ



**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 30(జనంసాక్షి):** ఇబ్రహీంపట్నం మండలం రాయపోల్ గ్రామంలో గత కొన్ని రోజులుగా మట్టి తరలిస్తున్న దండుగుల కృష్ణ ఇబ్రహీంపట్నం వ్యవసాయ మార్కె ట్ కమిటీ వైస్ చైర్మన్ మంకాల కర్ణాకర్ పై శుక్రవారం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన దానికి క్షమాపణ చెప్పడం జరిగింది. మంకాల కర్ణాకర్ తనపై అనుచిత వ్యా ఖ్యలు చేశారని ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన విషయంపై దండుగల కృష్ణ శనివారం వివరణ ఇస్తూ తను చేసిందంతా అసత్య ఆరోపణలని, తన ఫిర్యాదుని వెనక్కి తీసుకోవడం జరిగింది. వుదయం పత్రిక విలేకరిని అని చెప్పుకునే హనుమంతు యాదగిరి ప్రోత్బలంతో ఆరోపణలు చేశానని వివరణ ఇచ్చారు. తాను ఉద్దేశపూర్వకంగా చేయలేదని, ఇలాంటి అసత్య ఆరోపణలు ఇంకెప్పుడూ చేయనని అందరికి సమక్షంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వైస్ చైర్మన్ మంకాల కర్ణాకర్ కు బహిరంగ క్షమాపణ కోరుతున్నానని తెలిపారు. ఆయన ప్రతిష్టకు ఎలాంటి భంగం కలిగిన దానికి పూర్తి బాధ్యత నాదేనని హామీ ఇచ్చారు.

# కొడంగల్ తహసిల్దారుగా దీపక్ శ్యామ్సన్



**కొడంగల్ ,ఆగస్టు30(జనంసాక్షి):** కొడంగల్ మండల తహసిల్దా రుగా నూతనంగా దీపక్ శ్యామ్సన్ బాధ్యతలు చేపట్టారు.గతంలో దీపక్ శ్యామ్సన్ పూడూర్ మండల తహసి ల్దారుగా, కలెక్టరేట్ లో వివిధ విభాగాల్లో సూపరింటెండెంట్ గా పని చేశారు. కొడంగల్ లో తాసిల్దారుగా పనిచేసిన విజయ్ కుమార్ పూడూరు తాహసి ల్దారుగా బదిలీ అయ్యారు.కొడంగల్ మున్సిపల్ లో కలెక్టర్ పర్యట నలో భాగంగా నేడు తహసిల్దారుగా బాధ్యతలు స్వీకరించిన దీపక్ శ్యామ్సన్ జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు.

# బొంరాస్ పేట మండల నూతన డిప్యూటీ తహసిల్దార్ గా చాంద్ పాషా బాధ్యతలు



**బొంరాస్ పేట,ఆగస్టు 30 (జనంసాక్షి):** మండల నూతన డిప్యూటీ తహసిల్దార్‌గా చాంద్ పాషా శనివారం బాధ్యతలు చేపట్టారు. దౌల్తా బాద్ మండలంలో విధులు నిర్వహిస్తున్న ఇక్కడికి బదిలీపై రావడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలో భూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.

# ఓటర్ జాబితా పైన ఆల్ పార్ట్ నాయకులతో సమీక్ష నిర్వహించిన ఎంపిడిఓ ప్రవీణ్ కుమార్, తహసీల్దార్ జగదీశ్వర్



**జిల్లేడు చౌదరి గూడ ఆగస్టు 30(జనంసాక్షి):** జిల్లేడు చౌదరిగూడ ఎంపిడిఓ కార్యాలయంలో శనివారం నాడు ఆల్ పార్టీ అధ్యక్షులతో ఓటర్ జాబితా పైన ఎంపిడిఓ ప్రవీణ్ కుమార్ సమీక్ష సమావేశం నిర్వహించరూ. ఇందులో నాయకులు అభ్యంతరాలు తెలిపారు ముఖ్యంగా ఓటర్ స్వగ్రామంలో ఎవర్డ్ లో ఉంటే అవార్డ్ నుండి పోటీ చేయాలని ఉంటుంది ఐతే ఓటర్ ఒక వార్డులో ఉండి మరో వార్డులో ఓటు నమోదు ఐతే ఎలా అని నాయకులు అధికారుల దృష్టికి తీసుకొచ్చారు.అవార్డులో నిలబడే అభ్యర్ది మూఖపర్చయలు లేకుండా గెలవడం చాలా కష్టం అభ్యర్థి ఆ ఊరువడే ఉండోచ్ కానీ తన వార్డులో ఉన్నత పట్టు వేరే వార్డులో ఉండదని నాయకులు వాపోయారు. అలాంటి వాటిని సరిచేయాలని అధికారులకు తెలిపారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి అధికారులు తారుమారు అయిన ఓటర్ జాబితా సరిచేయాలని ఎంపిడిఓ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చలివేంద్రపల్లి రాజు. మార్కెట్ డైరక్టర్ వెంకట నర్సింహ రెడ్డి.మాజీ సర్పంచ్ సంఘం అధ్యక్షుడు బాబు రావు.భూపాల్ చారి.భిక్షపతి.ఎదిర రవి. తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ పార్టీల నాయకులతో సమీక్ష సమావేశం

- స్థానిక సంస్థల ఎన్నికల్లో అధికారులకు సహకరించాలి
- ఎంపీడీవో విజయలక్ష్మి



**మోమిన్ పేట ఆగస్టు 30( జనంసాక్షి):** వివిధ రాజకీయ పార్టీల నాయకులతో ఎంపీడీవో విజయలక్ష్మి సమీక్ష సమావేశం శనివారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలు సజావుగా జరిగే విధంగా అధికారులకు వివిధ రాజకీయ పార్టీ నాయకులు సహకారం అందించాలని ఆమె సూచించారు స్థానిక సంస్థల ఎన్నికల కోసం విడుదల చేసిన ఎన్నికల జాబితాలో డబుల్ ఉన్న పేర్లు తప్పులు ఉన్న పేర్లు తొలగించే విధంగా అధికారులకు సహకారం అందించాలని ఆమె కోరారు ఓటర్ జాబితాను అన్ని రాజకీయ పార్టీలు క్షుణ్ణంగా పరిశీలించి తప్పులను చేసే విధంగా సహాయం అందించాలన్నారు ప్రస్తుతం విడుదల జాబితాలో ఏవైనా అభ్యంతరాలు ఉంటే అధికారులు దృష్టికి తీసుకురావాలని సూచించారు సెప్టెంబర్ 2న తుదిజా బితా విడుదల చేస్తామని ఆమె తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ బిజెపి బిఆర్ఎస్ ఎంఐఎం కమ్యూనిస్టు పార్టీలో నాయకులు పాల్గొన్నారు

# ఓటరు జాబితాపై అభ్యంతరాలు తెలపాలి

- ఎంపీడీవో ఉషశ్రీ



**కొడంగల్ ,ఆగస్టు 30 (జనంసాక్షి):** రానున్న గ్రామపంచాయతీ ఎన్నికల దృష్ట్యా ఓటరు జాబితాలను రాజకీయ నాయకులు సరిచూసుకోవాలని ఎంపీడీవో ఉషశ్రీ అన్నారు.శనివారం కొడంగల్ ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఎంపీడీవో ఉషశ్రీ మాట్లాడుతూ ఎంపీడీవో కార్యాలయంలో ఓటర్ జాబితాలను పొందవచ్చు అన్నారు.అభ్యంతరాలు ఉంటే వెంటనే తెలియజేయాలన్నారు. సమావేశంలో రాజకీయ నాయకుల సూచనలు సలహాలు కోరడం జరిగిందనితెలిపారు.కార్యక్రమంలో ఎంపీఓ జైపాల్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ , కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నందారం ప్రశాంత్ పాల్గొన్నారు.

# ప్రీ ప్రైమరీ ఉపాధ్యాయుల దరఖాస్తులు

**షాబాద్, ఆగస్టు 30(జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్రంలో విద్యాశాఖ ప్రత్యేక దృష్టి సారిస్తుంది అని మండల విద్యాధికారి లక్ష్మణ్ నాయక్ అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు శిశువిద్యను బలపరిచేందుకు మండల పరిధిలోని ఎంపికైన పాఠశాలల్లో ఎంపీపీఎస్ సంకేపల్లి గూడ, ఎంపీపీ ఎస్ పెద్ద వేడు, ఎంపీపీఎస్ మన్మారి, ఎంపీపీఎస్ ఆస్పల్లి గూడ లో ప్రీ ప్రైమరీ తరగతులు ప్రారంభించబడుతున్నాయని వాటికి గాను 10o2 మరియు 7 వ తరగతి పోస్టులకు అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానించబడుచున్నదని, అర్హత కలిగిన స్థానిక మహిళ అభ్యర్థులచే సంబంధిత మండల విద్యాశాఖ కార్యాలయంలో దరఖాస్తులు 30 ఆగస్టు నుండి 6 సెప్టెంబర్ వరకు దరఖాస్తులు స్వీకరించబడుతుందని, పోస్టుల నియామకం ప్రభుత్వం జారీ చేసిన నిబంధనల ప్రకారం జరుగుతుందని మండల విద్యాధికారి తెలిపారు.

# ప్రశాంతంగా నిమజ్జనం జరుపుకోవాలి

**షాబాద్, ఆగస్టు 30 (జనంసాక్షి):** భక్తిశ్రద్ధలతో పూజించిన గణనాథుని శోభాయాత్ర ఎంతో ప్రశాంతంగా జరుపుకోవాలని ఇన్స్పెక్టర్ కాంతారెడ్డి అన్నారు. శనివారం గణేష్ నిమజ్జనం కొరకు మండల పరిధిలోని పహిల్వాన్ చెరువును సందర్శించి నిమర్జనం కొరకు తగు ఏర్పాట్లను ఎంపీడీవో అపర్ణతో కలిసి పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ... మండల పరిధిలోని వినాయక విగ్రహాలు అధిక సంఖ్యలో వచ్చే అవకాశాలు ఉన్నాయని, భారీ క్రేన్లు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం ఏర్పాటుచేసిన స్థలాలలో నిమర్జనం చేయాలని, ప్రదేశాల్లో నిమర్జనం జరిపి ప్రమాదాల బారిన పడుద్దని అన్నారు.

# గణేష్ మండపాన్ని సందర్శించిన మాజీ చైర్మన్

**రాజేంద్రనగర్,ఆగస్టు30(జనంసాక్షి):** వినాయక నవరాత్రుల్లో భాగంగా మణికొండ మున్సిపాలిటీ పుప్పాలగూడ సర్దార్ వల్లభాయ్ పటేల్ పార్కులో ఏర్పాటు చేసిన మండపంలో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. మున్సిపాలిటీ మాజీ చైర్మన్ కస్తూరి నరేందర్ , ఆల్ కాలనీస్ ఫెడరేషన్ అధ్యక్షుడు వంశీ అతర్వాకాలనీ వాసులతో కలిసి వినాయక మండపంలో పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు లక్ష్మీనారాయణ, పురుషోత్తం నాయకులు శ్రీకాంత్, అహ్మద్ షా ఖాన్, తిరుమల హిల్స్ కాలనీ ప్రెసిడెంట్ పి.అవినాష్ పాల్గొన్నారు.



# తోల్కట్ట రోడ్డు పనులు ప్రారంభంతో ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు

• సర్దార్నగర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బొడ జంగయ్య



మొయినాబాద్ ఆగష్టు 30 (జనంసాక్షి) : మండల పరిధిలోని తోల్కట్ట చౌరస్తా నుంచి నక్కలపల్లి వరకు రీబిట్ రోడ్డు పనులకు నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్యే కాలె యాదయ్య, టీపీసీసీ సభ్యులు షాబాద్ దర్శన్ లకు గ్రామాల తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నామని సర్దార్నగర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బొడ జంగయ్య, కిసాన్ సెల్ మొయినాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొక్క వెంకట్ రెడ్డిలు అన్నారు. మండల పరిధిలోని తోల్కట్ట చౌరస్తా నుంచి నక్కలపల్లి వరకు రీబిట్ పనులకు ప్రభుత్వం ద్వారా మంజూరైన 1.20 కోట్లతో పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా శనివారం తోల్కట్టలో మాట్లాడు తూ.. రీబిట్ రోడ్డు పనులకు ఎమ్మెల్యే కాలె యాదయ్య, టీపీసీసీ సభ్యులు షాబాద్ దర్శన్ ల కృషితో సీతక్క సహకారంతో ప్రభుత్వం ద్వారా నిధులు మంజూరు చేయించడం వారికి కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. వారం రోజుల క్రితం చేవెళ్లలో జరిగిన ఓ సమావేశంలో సీతక్కకు ఇచ్చిన రోడ్డు అభి వృద్ధి చేయాలని వినతిపత్రం అందించడంతోనే ఈ పనులను ఎమ్మెల్యే కాలె యాదయ్య, షాబాద్ దర్శన్ లు చొరవ తీసుకొని ప్రభుత్వం ద్వారా నిధులు మంజూరు చేయించడం జరిగిందని తెలిపారు. రోడ్డు అభివృద్ధితో పలు గ్రామాలతో పాటు ఆయా ప్రాంతాలు శంషాబాద్, షాబాద్, సర్దార్నగర్ వెళ్లేందుకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో చాకలి శ్రీశైలం, మల్లేష్, అమిత్గాఖాన్, కుమార్, సాజిత్ అలీ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామస్తులంతా కలిసిమెలిసి నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా జరుపుకోండి



మోమిన్ పేట ఆగస్టు 30 (జనంసాక్షి): గ్రామస్తులందరూ రాజకీయాల కతీతంగా వినాయక నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా జరుపుకోవాలని మోమిన్ పేట ఎస్సై అరవింద్ పేర్కొన్నారు శనివారం మోమిన్ పేట మండల పరిధిలోని ఎన్కేపల్లి గ్రామంలో సీనియర్ జర్నలిస్ట్ గోపాల్ రెడ్డి ఏర్పాటుచేసిన విగ్నేశ్వరుని పూజా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో రాజకీయాలకతీతంగా వినాయక మండపాలను ప్రచురించడం ఎంతో సంతోషకరమని నిమజ్జనం కూడా గ్రామస్తులందరూ కలిసిమెలిసి ప్రశాంతంగా జరుపుకోవాలని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో ఎం గోపాల్ రెడ్డి బుచ్చిరెడ్డి గ్రామపంచాయతీ కారోబార్ మాణిక్ రెడ్డి వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## విచారణ జరిపి బోగస్ ఓట్లు తొలగించాలి

• ఆర్డీవో, తహసీల్దార్ కు మూడిమ్యాల గ్రామస్తుల పిర్యాదు



చేవెళ్ల, ఆగస్టు 30 (జనంసాక్షి): బోగస్ ఓట్లు తొలగించాలని చేవెళ్ల మండలం మూడిమ్యాల గ్రామస్తులు కోరారు. శనివారం బీఆర్ ఎస్ సీనియర్ నేతలు గోనె కరుణాకర్ రెడ్డి, నియోజక వర్గ యూత్ అధ్యక్షుడు వంగ శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆర్డీవో, తహసీల్దార్, ఎంపీడీవో కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వం రిలీజ్ చేసిన ముసాయిదా ఓటరు జాబితా తప్పుల తడకగా ఉందని ఆరోపించారు. గ్రామానికి ఎలాంటి సంబంధం లేని వ్యక్తులను ఓటరు జాబితాలో చేర్చారని, సర్వే నెంబర్లు, ప్లాట్ల నెంబర్లతో ఓటు హక్కు కల్పించారని విమర్శించారు. ఒక్కో ఇంటి నెంబర్ పై 10 నుండి 15 ఓట్ల వరకు ఉన్నాయని, కొన్ని ఇండ్లలో హిందూ, ముస్లిం ఓట్లు ఉన్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే విచారణ జరిపి బోగస్ ఓట్లు తొలగించాలని డిమాండ్ చేశారు. స్పందించిన తహసీల్దార్ ఈ అభ్యంతరాలపై ఫామ్7 ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుడు శేరి రాజు, నేతలు దర్శన్, ఆరిఫ్, ఊరడి రాములు, వెంకటేష్, గౌడిచర్ల రమేష్, గోనె మాధవరెడ్డి, అనీఫ్ మియా, మహమ్మద్, జూకంటి కృష్ణ, సూర్యాపేట మహేందర్, బ్యాగరి శివ కుమార్, సంకెపల్లి మహేందర్, కమ్మరి మహేందర్, చాకలి రాము, బాలరాజు, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ ఉత్సవాల సందర్భంగా ప్రత్యేక పూజల్లో పాల్గొన్న కొలన్ హనుమంత రెడ్డి

నిజాంపేట్ ఆగస్టు 30(జనంసాక్షి): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాచుపల్లి లో ఏర్పాటు చేసిన పలు వినాయకుని అన్నదాన, నిమజ్జన కార్యక్రమంలో శనివారం ముఖ్య అతిథులుగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హనుమంత రెడ్డి పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామివారి ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలు ఆరోగ్యంగా, సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి 18 డివిజన్ మాజీ కార్పొరేటర్ కొలన్ వీరేందర్ రెడ్డి , నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, కొలన్ జీవన్ రెడ్డి, కొలన్ బాల్ రెడ్డి, ఎన్ ఎం సి మహిళ అధ్యక్షురాలు ఇందిరా కడియాల సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కమిటీ వాసులు పాల్గొన్నారు.

## రోప్ స్కిప్పింగ్ లో శ్రీబిందు శ్రీసింధులకు జాతీయ అవార్డు

• బాలికలను సన్మానించిన క్రీడాశాఖ మంత్రి వాకిటి శ్రీహరి



ఇబ్రహీంపట్నం, ఆగష్టు 30(జనంసాక్షి): నగరంలోని పికెట్ స్కూల్ లో జరిగిన 54వ జాతీయ స్థాయి అండర్ 19 రోప్ స్కిప్పింగ్ లో నియోజకవర్గానికి చెందిన అక్కా చెల్లెళ్ళు సత్తా చాటారు. 25 రాష్ట్రాల క్రీడాకారులు పాల్గొన్న ఈ పోటీల్లో శ్రీబిందు, శ్రీసింధులు జాతీయ స్థాయి అవార్డు సాధించారు. ఈ సందర్భంగా వారి తెలంగాణ రాష్ట్ర క్రీడశాఖ మంత్రి వాకిటి శ్రీహరి, రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డిలు సన్మానించారు. మునుముందు కూడా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో సత్తాచాటాలని దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో బీకేఆర్ ఫౌండేషన్ చైర్మన్ బాలకృష్ణ రెడ్డి, బలరాం రెడ్డి, శరత్ బాబు, బాలికల తల్లిదండ్రులు డా జ్యోతిజైపాల్ నాయక్ లు ఉన్నారు.

## కొడంగల్ నూతన తాహసిల్దార్ కు సన్మానం



కొడంగల్ ,ఆగస్టు30(జనంసాక్షి): కొడంగల్ మండల తహసిల్దారుగా శనివారం నూతనంగా బాధ్యతలు స్వీకరించిన తాహసిల్దార్ దీపక్ శ్యామ్సన్ ను రెవెన్యూ సిబ్బంది పూలదండ శాలువాతో ఘనంగా సన్మానించి ఘన స్వాగతం పలికారు.కార్యక్రమంలో డిప్యూటీ తాహసిల్దార్ శ్రీనివాస్, ఎలక్షన్ డిప్యూటీ తాహసిల్దార్ అనిత, ఆర్ఐ రాఘవేందర్, సర్వేయర్ మహేష్ ,గోపాల్, హెూం , సాయి, సుజాత,సంధ్య,జ్యోతి,వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం యూరియా సరఫరా చేసి రైతులను ఆదుకోవాలి

## మేడిపల్లి సహకార సంఘం డైరెక్టర్ మక్కపల్లి స్వరూప



యాచారం, ఆగష్టు 30(జనంసాక్షి): ప్రభుత్వం రైతులకు సరిపడా యూరియా సరఫరా చేసి ఆదుకోవాలని మేడిపల్లి సహకారసంఘం డైరెక్టర్ మక్కపల్లి స్వరూప శ్రీనివాస్ అన్నారు. శనివారం యాచారం మండల కేంద్రంలో ఆమె విలేకరులతో మాట్లాడుతూ యూరియా కోసం రైతులు రోజు సహకార సంఘం కార్యాలయం చుట్టు తిరిగుతు న్నారని అన్నారు. వచ్చిన యూరియా గంటలోపే అయి పోతుందన్నారు. యూరియా కోసం వచ్చిన రైతులు గత్యంతరం లేక వేనుదిరిగి పోతున్నారని పెర్కొన్నారు. రైతుల అదరికి సరిపడా యూరియాను సరఫరా చేయాలన్నారు. రైతులు లక్షల రూపాయల పెట్టుబడులు పెట్టి పత్తి, వరి తదితర పంటలను వేశారు. సిజన్లో యూరియా వేయక పోతే రైతు నష్టపోయే అవకాశం ఉంది దీనిని అర్థం చేసుకోని ప్రభుత్వం రైతులకు సరిపడా యూరియాను సరఫరా చేయాలన్నారు. కోరత లేకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా పోలీసుల సహాయంతో విత్తాన్ని పంపిణీ చేయాల్సిన పరిస్థితి నెలకొన్నారు. ప్రభుత్వం రైతులకు న్యాయం చేయడంలో విఫలమైందనే విమర్శలు వినవస్తున్నాయి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సకాలంలో యూ రియా సరఫరా చేయడంలో. విఫలమయ్యారని ఆమె విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరిచి రైతులకు సరిపడ యూరియా సరఫరా చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతులు ప్రభుత్వంపై తిరగబడే పరిస్థితి నెలకొంటుందని తెలిపారు.

## రాజకీయ పార్టీ నాయకులతో ఎంపీడీవో సమావేశం



యాచారం, ఆగస్టు 30 (జనంసాక్షి): త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో గ్రామ పంచాయతీల ముసాయిదా ఓటర్ల జాబితాలు, పోలింగ్ కేంద్రాల జాబితాలపై శనివారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో రాధారాణి మండలంలోని రాజకీయ పార్టీల నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు నాయకులతో జాబితాలపై చర్చించారు. ఆయా గ్రామ పంచాయతీల జాబితాల్లో ఏమైనా అభ్యంతరాలు ఉంటే తమ దృష్టికి తేవాలని సూచించారు. పొరపాట్లను అధికారులకు దృష్టికి తెచ్చారు. సమావేశంలో నాయకుల అభ్యంతరాలు సలహాలు సూచనలు స్వీకరించామని ఈ మేరకు జాబితాలను సవరించనున్నట్లు తెలిపారు. జిల్లా ఎన్నికల అధికారుల ఆదేశాల మేరకు అభ్యంతరాల స్వీకరణకు శనివారం సాయంత్రం 5 గంటల వరకు గడువు ముగిసిందని చెప్పారు. సవరించిన తుది జాబితాలను సెప్టెంబర్ 2న ప్రదర్శించనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో తహసీల్దార్ అయ్యప్ప, ఎంపీఓ శ్రీలత, సూపరింటెండెంట్ శైలజ, ఆయా పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## విడివిడిగా ఆల్ పార్టీ మీటింగ్

మర్పల్లి ఆగస్ట్ 30 (జనంసాక్షి): రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఎన్నికల సన్నాహకంలో భాగంగా శనివారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఆల్ పార్టీ మీటింగ్ ఏర్పాటు చేశారు. కానీ ఒక్కో పార్టీ నాయకులతోనే సమావేశాన్ని నిర్వహించారు. అన్ని పార్టీల తో సమావేశం ఏర్పాటు చేసి ఓటర్ జాబితాల పై తప్పులు ఉన్నాయా అని తెలుసుకునే విధంగా అధికారులు సమావేశాన్ని నిర్వహించాలి. కానీ విడివిడిగా నిర్వహించారని ఆరోపణలు వస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఇలాంటి సమావేశాలు పునరావతం కాకుండా చూడాలని పలువురు కోరుతున్నారు.

## హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా అన్నప్రసాద పంపిణీ

**శేరిలింగంపల్లి, ఆగస్టు 30 (జనంసాక్షి) :** హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతి శనివారం నిర్వహిస్తున్న అన్న వితరణ కార్యక్రమం శనివారం 147వ వారాన్ని పూర్తి చేసుకుంది. శనివారం చేపట్టిన ఈ ఉచిత అన్నదాన కార్యక్రమంలో సుమారు 2000 మంది పాల్గొని భోజనాన్ని స్వీకరించడం జరిగింది. ఈ సందర్భంగా ఫౌండేషన్ చైర్మన్ కొండా విజయకుమార్ మాట్లాడుతూ తమ హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేపడుతున్న భోజన వితరణ కార్యక్రమంలో వాలంటీర్లు బాధ్యతతో వ్యవహరిస్తూ ముందుకు సాగడం ఎంతో స్ఫూర్తిదాయకమని, ఈ క్రమంలో ప్రతి వాలంటీర్ కు చైర్మన్ కొండా విజయ్ కుమార్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రతి శనివారం మధ్యాహ్నం చందానగర్ పరిసర ప్రాంతాల్లో కొన్ని వేలమంది కార్మికుల, దినసరి కూలీల, అభాగ్యుల, అన్నార్తుల ఆకలి తీరుస్తున్న హోప్ ఫౌండేషన్ దినదిన ప్రవర్తమానమవుతుండడం హర్షించదగ్గ విషయం అన్నారు. శనివారంతో 147 వారాలను పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహించిన అన్న వితరణ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ తమ ఫౌండేషన్ ప్రతి శనివారం 2 వేల మంది అన్నార్తులకు ఒక పూట కడుపు నింపుతుండడం తన అదృష్టంగా భావిస్తున్నానన్నారు. ఆకలితోవున్న వారికి అన్నం పెట్టడం ఒక గొప్పసేవ అని, దీనిని దృష్టిలో ఉంచుకొని చందానగర్ లో హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిరంతరాయంగా నిర్వహిస్తుండడం జరుగుతుందన్నారు. వందలమంది పేదలు నిత్యం కష్టపడి



బతుకుతున్న కూలీలు కడుపునిండా భోజనం అందుకోవడం జరుగుతుందన్నారు. ప్రతి శనివారం ఉచిత భోజనం అందజేయడంపట్ల స్థానికులు, కూలీలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని, ఇది ఎంతో తమకు మరింత శక్తిని ఇస్తుందని, వచ్చే శనివారం వరకు తమకు నూతన శక్తిని అందిస్తుందన్నారు. ఈ సందర్భంగా భోజనానికి వచ్చిన కొందరు కూలీలు మాట్లాడుతూ తాము రోజంతా కష్టపడితేగానీ పూట గడవదని, కానీ ప్రతి వారం ఇక్కడ ఉచితంగా భోజనం దొరుకుతోందని, ఇది మాకు గొప్ప ఊరట అని భావోద్వేగంతో చెప్పారు. ఆకలితో అలమటిస్తున్న ఎందరో జీవితాల్లోనో హోప్ ఫౌండేషన్ ఒక ఆశను 'నింపిందని, ఇకముందు కూడా దీనిని ఇలాగే నిరాటంకంగా కొనసాగిస్తామని ఫౌండేషన్ చైర్మన్ కొండా విజయ్ కుమార్ స్పష్టంచేశారు. ఈ కార్యక్రమం లో హోప్ ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలలో కొనసాగుతున్న నవరాత్రి ఉత్సవాలు

**– నిమర్జనాకి బయలుదేరుతున్న వినాయకులు**



**మొయినాబాద్ ఆగస్టు 30 (జనం సాక్షి) :** మం డల పరిధిలోని ఆయా గ్రామాలలో గణనా థులు 4వ రోజు భక్తులచే పూజలు అందుకుం టున్నారు. శనివారం మండల పరిధిలోని అమ్మాపూర్, బాకారం, నక్కలపల్లి, ఎత్ మార్పల్లి, కేతిరెడ్డిపల్లి,తోల్కట్ట ఆయా గ్రామాల లో గణనాథులు నవరాత్రి ఉత్సవాలలో భాగంగా భక్తులచే పూజలు అందుకుం టున్నారు. ఈ సందర్భంగా ఉదయం, సాయ ంత్రం భక్తులు గణనాథులకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. ఆయా గ్రామాలలో విద్యార్థు లు సైతం వినాయకులను ఏర్పాటు చేసి పూజలు నిర్వహిస్తున్నారు. ప్రశాంతంగా నిమర్జనాలు జరుపుకోవాలిలి – తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి గౌరీ సతీష్. రాష్ట్రంలో గణేష్ నిమర్జనాలను శాంతియుతంగా ప్రశాంత వాతావరణంలో నిద్రజనాలను జరుపుకోవాలని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి గౌరీ సతీష్ అన్నారు. మండల పరిధిలోని కనకమామిడిలో వినాయకుడి పూజల్లో గౌరీ సతీష్ పాటు చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి భీం భరత్ లు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా గణేష్ మండపాలకు ఉచితంగా కరెంటు ఇవ్వడం జరిగిందన్నారు. అదే విధంగా రాష్ట్రంలో గణనాథులను నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో జరుపుకోని అందరూ కలిసి శాంతియుతంగా నిమర్జనం జరపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మర్రి రవీందర్రెడ్డి, బాలకృష్ణరెడ్డి, మాణయ్య, విఠల్, బైకని కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ఎన్నికల కమిషన్ మేరకు ఓటరు లిస్టు ప్రచురించామ

- **మండల అభివృద్ధి అధికారి సంధ్య**
- **రాజకీయ నాయకులతో సమావేశం**

**మొయినాబాద్ ఆగస్టు 30 (జనంసాక్షి) :** ఓటరు జాబితాలో ఏవైనా తప్పులు, సమస్యలు ఉంటే తెలపాలని మండల అభివృద్ధి అధికారి సంధ్య, మండల తహసీల్దార్ గౌత మ్ కుమార్, మండల ఎంపీవో వెంకటేశ్వర్ రెడ్డిలు పేర్కొన్నారు. మూడు రోజుల క్రితం మండల పరిషత్ కార్యాలయంతో పాటు గ్రామాలలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో వార్డుల వారిగా, పోలింగ్ కేంద్రాల వారిగా ఓటరులిస్టులను ప్రదర్శించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా 30వ తేదీ శనివారం డ్రాఫ్ట్ నోటిఫికేషన్ విడుదలలో ఏమైనా అభ్యంతరాలు ఉన్నాయా అని ఆయా రాజకీయ పార్టీల నాయకులను అడిగారు. ఈ సందర్భంగా మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు దారెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. గ్రామాలలో మరణించిన వారి ఓటర్లను తొలగించకుండా అలాగే ఉంచడం ఏమిటిదని ప్రశ్నించారు. మండలంలోని ప్రతి గ్రామంలో 100-250 ఓటర్ల వరకు మరణించిన వారి ఓట్లు ఉన్నాయని సూచించారు. గ్రామాలలో ఒకే ఇంట్లో ఉంటున్న భార్యభర్తల ఓట్లు వేరు వేరు వార్డులలో నమోదు చేయడం ఏమిటని పేర్కొన్నారు. ప్రభుత్వం వార్డు సభ్యుల వారిగా కుటుంబ సభ్యుల ఓటర్లను వారి వారి వార్డులలో ఉండే



విధంగా ఉండకుండా వేరు వేరు వార్డులలో ఉంచడం సరైనదేనా అని పేర్కొన్నారు. ఇప్పటికైనా ఓటరు లిస్టులను సరి చేసి భార్యభర్తల ఓట్లు ఒకే వార్డులో ఉండేలా చూడాలని, మరణించిన వారి పేర్లను తొలగించాలని అన్నారు. ఈ పని అధికారులు చేయాల్సిన పని కాదా అని పేర్కొన్నారు. దీంతో అధికారులు ఏమైనా తప్పులు ఉంటే సరి చేస్తామని అందుకే ఓటరు లిస్టులను ప్రదర్శించడం జరిగిందని తెలిపారు. ఈ సమావేశంలో మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు కొమ్మిడి వెంకట్ రెడ్డి, మహేందర్ ముదిరాజ్, మర్రి రవీందర్ రెడ్డి, బీజేపీ చేవెళ్ల ఓబీసీ అధ్యక్షులు ఎలిగని వెంకటేష్ గౌడ్, బీజేపీ మండల అధ్యక్షులు దారెడ్డి చంద్రశేఖర్రెడ్డి, శ్రీకాంత్ పాల్గొన్నారు.

## చింతల్ బిఆర్ఎస్ కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేసిన

**కుత్బుల్లాపూర్ ఆగస్టు 30 (జనం సాక్షి) :** కుత్బు ల్లాపూర్ నియోజక వర్గం పరిధి చింతల్ లోని బిఆర్ఎస్ కార్యాలయంలో శనివారం ముఖ్య మంత్రి సహాయ నిధి పథకం కింద మంజూరైన లబ్ధిదారులకు జగద్గిరిగుట్ట



డివిజన్ కార్పొరేటర్ కొలుకుల జగన్, టిఆర్ఎస్ నాయకులు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ జగన్ మాట్లాడుతూ జగద్గిరిగుట్ట డివిజన్‌కు చెందిన లక్ష్మి, రంగారెడ్డి నగర్ డివిజన్‌కు చెందిన బేగం, భాగ్యలక్ష్మి లకు ఎమ్మె ల్యే వివేకానంద ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను మంజూరు చేయించడం జరిగిందని తెలిపారు. ఈ మేరకు నేడు లబ్ధిదా రుల కుటుంబ సభ్యులకు చెక్కులను పంపిణీ చేయడం జరిగిందన్నారు. కుత్బులా పూర్ నియోజక వర్గం ఎమ్మెల్యే అర్హులైన పేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయ నిధి పథకాన్ని మంజూరు చేపించ డానికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటారన్నారు.

ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ జగద్గిరి0గుట్ట డివిజన్ అధ్యక్షులు రుద్రా అశోక్, ఎరువ శంకరయ్య, వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, సీనియర్ బి.ఆర్.ఎస్ నాయకులు సుధాకర్, గుబ్బల లక్ష్మీనారాయణ, మెట్ల శ్రీను, జిల్లా లక్ష్మీనాత్, క్రాంతి యాదవ్, రమ్మీ గౌడ్, అల్లావుద్దీన్, విత్తనాల భాస్కర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## పట్టుదల నిరంతర కృషితో చదివి తమ లక్ష్యాలను సాదించుకోవాలి

- **ఎస్సైలు సంతోష్ రెడ్డి, తేజస్విని**

**చేవెళ్ల, ఆగస్టు 30 (జనంసాక్షి):** విద్యార్థులు పట్టుదల నిరంతర కృషితో చదివి తమ లక్ష్యాలను సాదించుకొవాలని ఎస్సైలు సంతోష్ రెడ్డి, తేజస్విని అన్నారు. శనివారం చేవెళ్ల పట్టణ కేంద్రంలో కేజిఆర్ ఫంక్షన్ హాల్ లో శ్రీ చైతన్య జూనియర్ మరియు డిగ్రీ కళాశాల విద్యార్థుల ప్రెషర్స్ పార్టీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక పోలీస్ స్టేషన్ ఎస్ఐ సంతోష్ రెడ్డి, విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ...పట్టుదల నిరంతర కృషితో మాత్రమే తమ లక్ష్యాలను సాధించుకోవాలని గొప్ప సంకల్పాలు కలిగి వాటిని కష్టపడి సాధించుకోవాలని జీవితంలో ఉన్నతంగా ఎదగాలని కళాశాలకు తల్లిదండ్రులకు సొంత గ్రామానికి మంచి పేరు ప్రాముఖ్యతను తీసుకురావాలని కోరడం జరిగింది. ఎస్సై తేజ శ్రీ మాట్లాడుతూ... క్రమశిక్షణలో మంచి ప్రణాళికలో భావి జీవితాలకు ఆనందంగా తీర్చిదిద్దుకోవాలని పేర్కొన్నారు. రాబోయే రోజులలో యువత దేశానికి ఎంతగానో అవసరం ఉందన్నారు. రిటైర్డ్ బ్యాంక్ మేనేజర్ గోపాలచారి మాట్లాడుతూ...ఉత్తమ విద్యార్థులకు సత్యసాయి సేవ సమితి ఆధ్వర్యంలో ఉత్తమ విద్యార్థులకు చెక్కులను అందజేశారు. విద్యార్థులు ఆధ్యాత్మిక జీవనం పథంలో నడుస్తూ మంచి నైతిక విలువలను ఎంచుకోవాలన్నారు మంచి భవిష్యత్తును తీర్చి దిద్దుకోవాలని కోరడం జరిగింది. చైతన్య కళాశాల ప్రిన్సిపల్ శేఖర్ మాట్లాడుతూ. ..ప్రణాళిక బద్ధంగా చదువుకొని ఉత్తమ మార్కులు సాధించాలని కోరడం జరిగింది. శ్రీ చైతన్య కళాశాలలో ప్రత్యేకమైన విద్యా బోధనలతో విద్యార్థులను మంచి స్థాయికి తీసుకెళ్లడమే మా లక్ష్యం అన్నారు. అనంతరం ఉత్తమ విద్యార్థులను అభినందించి విద్యార్థులకు బహుమతులను అందజేశారు. సంస్కృతి కార్యక్రమాలు ఆటపాటలతో ఆనందంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ మనోహర్ రెడ్డి, శ్రీకాంత్, రఘుపతి రెడ్డి, విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## వాగుకు వంతెన నిర్మించండి

**– ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి కి వినతిపత్రం..**

**షాబాద్, ఆగస్టు 30 (జనంసాక్షి):** ప్రభుత్వాలు ఎన్నో మారుతున్నాయి గానీ మా గ్రామ వాగు వంతెన జరగడంలేదని గ్రామస్తులు వాపోయారు. శనివారం చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి కి చేవెళ్ల అసెంబ్లీ ఇన్చార్జి కేఎస్ రత్నం, షాబాద్ మండల బిజెపి అధ్యక్షులు మద్దూరి మానయ్య తో కలిసి వంతెన నిర్మాణం కోసం వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ... మండల పరిధిలోని బొబ్బిలిగామ, కొమరబండ వాగుకు వంతెన లేక వర్షాకాలంలో రాకపోకలు నిలిచిపోతున్నాయని, విద్యార్థులు పాఠ శాలలకు వెళ్లలేని పరిస్థితి, రైతులు సరైన సమయంలో పంటను తరలించలేకపోతున్నారు అని వాపోయారు. వంతెన నిర్మాణంతో ఐదు గ్రామాల ప్రజలకు రవాణా సౌకర్యం ఏర్పడుతుందని అన్నారు. ఇట్టి విషయంపై సానుకూలంగా స్పందించి తగు చర్యలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో షాబాద్ మండల ఎన్నికల ఇన్చార్జి ప్రభాకర్, షాబాద్ మండల బిజెపి సెక్రటరీ హరీష్, శక్తి కేంద్రం ఇంచార్జి గంధం రమేష్, కొమరబండ బూత్ అధ్యక్షులు మల్కాపురం భవదీష్, బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

